అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
ఆదివారం 12 మార్చి 2023

మంత్రి కేటీఆర్ పర్యటన వాయిదా

నవతెలంగాణ-పిట్లం

ఐటీ మినిస్టర్ కేటీఆర్ కామారెడ్డి జిల్లా పర్యటన వాయిదా పడింది. ఈ నెల 13వ తేదీనా నిజాంసాగర్‌లోని నాగమడుగు ప్రాజెక్టు పనుల ప్రారంభోత్సవంతో పాటు పిట్లంలో బహిరంగ సభకు హాజరవ్వాల్సి ఉండగా.. మంత్రి పర్యటన వాయిదా పడింది. ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు, విచారణ నేపథ్యంలో వాయిదా పడినట్టు సమాచారం. కాగా త్వరలో తేదీ నిర్ణయించనున్నట్టు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-సదాశివనగర్

సైబర్ నేరాలకు గురికాకుండా ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజేశ్ సూచించారు. శనివారం అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు పాల్పడేందుకు నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు తెరలేపారని, కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరి మాటలు నమ్మొద్దని, బ్యాంక్ ఖాతాలు, ఓటీపీలు, ఏటీఎం కార్డు నెంబర్‌లు ఎవరికీ ఇవ్వొద్దని తెలిపారు. వివరాలు చెప్పాలని ఎవరైనా వేధిస్తే పోలీసులును సంప్రదించాలని సూచించారు.

సర్కారు ఉపాధ్యాయుడి 'గారడీ'

- విద్యార్థులు లేకుండానే ఏండ్లుగా పాఠశాల నిర్వహణ
- లేని విద్యార్థుల పేరుతో నిధులు స్వాహా
- ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులను ప్రభుత్వ పాఠశాలకు బదిలీ
- అధికారుల మౌనం

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఎయిడెడ్ పాఠశాల లేకున్నా ఉన్నట్టు సృష్టించి నిధులు పక్కదారి పట్టిస్తున్న ఉదాంతం బోధన్ పట్టణంలో వెలుగు చూసింది. ఇందుకు ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రధాన సూత్రదారి కావడం గమనార్హం. తన ప్రయివేటు పాఠశాలలో ఎయిడెడ్ పాఠశాలను విలీనం చేసినట్టు చిత్రీకరించి ఆ పేర విద్యార్థుల నిధులన్నీ కాజేస్తున్నాడు. ఈ తంతాంగం సంవత్సరాల నుంచి జరుగుతున్నా విద్యాశాఖాధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

ఇది తతంగం...

బోధన్ పట్టణంలో కొన్ని సంవత్సరాల క్రితం ఉర్దూ మీడియం ఎయిడెడ్ పాఠశాల ఏర్పడింది. కాలక్రమేణ ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతూ 2017 నాటికి విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. దాంతో పాఠశాల పరిస్థితిపై కన్నేసిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎయిడెడ్ పాఠశాలను తన బినామీ ప్రయివేటు పాఠశాలలో విలీనం చేశాడు. ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు లేనిపోని ఆశలు కల్పించి తన వద్ద పనిచేసేలా ప్రణాళిక చేశాడు. తన బినామీ పాఠశాలలో చదివే విద్యార్థులను ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్నట్లు ప్రభుత్వానికి వివరాలు పంపడం, వారి పేరుతో విడుదల అయ్యే అన్ని రకాల నిధులను వాడుకోవడం యేండ్లుగా జరుగుతోంది. ప్రయివేటు పాఠశాలలో విలీనమయిన ఎయిడెడ్ పాఠశాల దాని పేరుతో జరుగుతున్న అవినీతి అక్రమాలపై గత కొన్ని రోజుల నుంచి అధికార పార్టీ నాయకుడు ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, విద్యాశాఖాధికారులకు ఫిర్యాదు చేశారు.



దాంతో అధికారులు స్పందించి విచారణ చేశారు. వారి నివేదిక ఆధారంగా ప్రయివేటు పాఠశాలలో వెళ్తున్న ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారులు సమీపంలోని రాకాసిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాయిన్ కావాలని మూడు రోజుల క్రితం అధికారులు ఆదేశించారు. కానీ రికార్డులు, విద్యార్థుల వివరాలు ఏమి లేకుండానే నలుగురు ఉపాధ్యాయులు రాకాసిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాయినింగ్ అయినట్లు సమాచారం.

రికార్డులు బయటికి వచ్చేనా..

ఎయిడెడ్ పాఠశాలకు సంబంధించిన రికార్డులు, విద్యార్థుల రికార్డు షీట్లు ప్రయివేటు పాఠశాల వారి ఆధీనంలో ఉన్నట్లు ఎయిడెడ్ ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. వాటిని ప్రస్తుతం వీరు బదిలీపై వచ్చిన పాఠశాలకు సమర్పించాలని ఉన్న అవి తీసుకురాలేదని సమాచారం. సూత్రధారి పాత్రధారి అయిన ప్రభుత్వ ఉపాధ్యాయునికి అట్టి రికార్డుల కోసం ఫోన్ చేసిన స్పందించకపోవడం పైగా ఇబ్బందులు పెడుతున్నట్లు ఎయిడెడ్ ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఎయిడెడ్ పాఠశాలకు సంబంధించిన, విద్యార్థులకు సంబంధించిన రికార్డులు బయటికి వస్తేనే ఈ కుంభకోణం పూర్తి సమాచారం బయటికి వచ్చే అవకాశం ఉంది. సంవత్సరాల తరబడి లేని విద్యార్థుల పేరిట కొనసాగుతున్న ఈ ఎయిడెడ్ పాఠశాల కుంభకోణంపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

రెండో రోజు కొనసాగిన సహాయక చర్యలు

- రెండు కోట్ల రూపాయలకు పైగా నష్టం



మంటలార్పుతున్న ఫైర్ ఇంజిన్



పర్యవేక్షణ చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని ఎల్లారం గ్రామ సమీపంలో గల ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వారి సౌజన్యంతో నిర్మాణం చేపట్టిన గోదాములు శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. 3 లక్షల పైగా గన్ని బ్యాగ్స్ కాలి బూడిద అయ్యాయి. ఎల్లారెడ్డి మార్కెట్ వారి సౌజన్యంతో 5000 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వంచడానికి గోదామును నిర్మించారు. యాసంగిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా ఎల్లారం గోదాంలో 26 లక్షల గన్నీ బ్యాగులను నిల్వ ఉంచారు. శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో మూడు లక్షల పైగా గన్ని బ్యాగ్స్ పూర్తిగా దగ్ధమయ్యాయి. ఎల్లారెడ్డి కామారెడ్డి అగ్నిమాపక సిబ్బంది మంటల ఆర్పేయత్నం చేస్తున్నారు. రెండో రోజు శనివారం సైతం సహాయక చర్యలు చేపడుతున్నారు. ఘటనా స్థలానికి సివిల్ సప్లై జిల్లా డిఎం అభిషేక్ సింగ్ ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ప్రమాదం గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గోదాంలో విద్యుత్ సౌకర్యం లేకున్నా ప్రమాదం జరగడంతో ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీస్తున్నారు. గోదాంలోని మిగతా నిలువ ఉన్న గన్ని బ్యాగ్స్ ను ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రమాదంలో రెండు కోట్లకు పైగా ఆస్తి నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు. డిఎంఓ రమ్య ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి, ఎస్‌సి గణేష్, డిఈ మహేందర్ రెడ్డి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

మార్షల్‌ఆర్ట్స్‌లో విద్యార్థినులకు శిక్షణ



శిక్షణ పొందుతున్న విద్యార్థులు

నవతెలంగాణ-జుక్కల్

ఆత్మరక్షణ, కాన్ఫిడెన్స్ కోసం విద్యార్థినులకు మార్షల్‌ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తున్నట్టు జుక్కల్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బస్వంత్‌రావు పటేల్ తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణంలో విద్యార్థినులకు ట్రైనింగ్ ఇప్పించారు. ఆకతాయిలు, ఇతరులు నుండి తమను తాము కాపడుకునేందుకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ పొందడం వలన వారు మనోధైర్యంగా ఉంటారని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో మహిళలపైన జరుగుతున్న అఘయిత్యాలు, ఈవ్ టీజింగ్‌లు, ర్యాగింగ్ లాంటి ఘటనలు, వేధింపులు కొనసాగుతున్నాయని, అలాంటి వారికి సమాధానం ఇచ్చేలా విద్యార్థినులు తమను తాము రక్షణ పొందేందుకు ఇటువంటి శిక్షణలు ఎంతైనా అవసరమని అన్నారు. ఒత్తిడికి గురికాకుండా స్ట్రాంగ్ గా ఉంటారని, చిన్న నాటి నుండే విద్యార్థులకు అలవాటు చేస్తే సన్మార్గంలో, కమశిక్షణగా నడుచుకొంటారని తెలిపారు. వ్యాయమ ఉపాద్యాయుడు క్రీడలతో పాటు, మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇవ్వడంతో మండలంలోని విద్యార్థులు పేరేంట్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పుస్తెమట్టెలు అందజేత



రైతు కుటుంబానికి పుస్తెమట్టెలు అందజేత

నవతెలంగాణ-గాంధారి

కరీంనగర్ డెయిరీలో సభ్యత్వం కలిగి ప్రతిరోజూ పాలు విక్రయిస్తున్న ఇద్దరు రైతుల కూతుర్ల పెండ్లికి డెయిరీ యాజమాన్యం ఆధ్వర్యంలో పుస్తెమట్టెలు శనివారం అందజేశారు. గాంధారి మండలంలోని పెట్‌సంగెం గ్రామానికి చెందిన రైతు మొకడి రుక్మిణీ బాయి-బలవంతురావు కూతురు సాత్విక వివాహానికి పుస్తెమట్టెలు అందజేశారు. అదే విధంగా మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రైతు కంకణాలు లక్ష్మి - పోచయ్య కూతురు గంగలక్ష్మి వివాహానికి కరీంనగడైరీ మేనేజర్ సాయి కుమార్, సూపర్‌వైజర్ అఖిల్ గౌడ్ చేతుల మీదుగా పుస్తె మట్టెలు అందజేశారు. కార్యక్రమంలో పాలక వర్గ అధ్యక్షుడు కుచి రాజేందర్, సభ్యులు తదితరులు హాజరు అయ్యారు.

ఎన్ఎస్ఎస్ క్యాంప్



ఆలయ పరిసరాలు శుభ్రం చేస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-తాడ్వాయి

ఎన్ఎస్ ఎస్‌లో భాగంగా తాడ్వాయి మండలంలోని సోమారం గ్రామంలో ఎస్ఆర్‌కె డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల శిబిరం శనివారం రెండో రోజు కొనసాగింది. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ చుట్టూ, ప్రాథమిక పాఠశాల ఆవరణ లో ఉన్నటువంటి చెత్త ,పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే టెంపుల్‌లో కూడా చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చరణ్ రెడ్డి, ఆర్కే గ్రూప్ ఆఫ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎం జైపాల్‌రెడ్డి, ఎస్ఆర్ కె కళాశాల ప్రిన్సిపల్ దత్తాత్రి ,మధుసూదన్ రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్ సాయిలు, మురళి, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ ప్రజల పక్షపాతి

- ఎమ్మెల్యే హన్మంత్ షిండే

నవతెలంగాణ-పిట్లం

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల పక్షపాతి అని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే కొనియాడారు. మండలంలోని కారేగావ్ గ్రామానికి చెందిన నాగయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 21 వేల 500 రూపాయల చెక్కును శనివారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటినుండి ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ప్రజల అభివృద్ధికి గాను దేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని పథకాలను తెలంగాణలో ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటున్నారన్నారు. కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ , రైతు బంధు , రైతు బీమా, ఒక వ్యక్తికి 6 కిలోల చొప్పున రేషన్ బియ్యం , ఆరోగ్యలక్ష్మి, బాలింతలకు కెసిఆర్ కిట్టు , గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్టు పలు పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు అన్నారం వెంకట్రాంరెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , వాసవి రమేష్ , విజయ్ , ఏనుగండ్ల బాల్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , నర్సా గౌడ్ , మహిపాల్ రెడ్డి , జగదీష్ , ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే షిండే

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



లింగంపేట్ మండలం పోతాయిపల్లిలో..



రామారెడ్డి మండల కేంద్రంలో

నవతెలంగాణ-లింగంపేట్/రామారెడ్డి

లింగంపేట్ మండలంలోని పోతాయిపల్లి గ్రామాల్లో శనివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ ఆకుల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు సిసి రోడ్డు నిర్మాణ పనులకు రూ.5 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజయ్య, ఎంపీటీసీ కళ్యాణిదత్తు, బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుల లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షుడు గన్నారం, ఆశయ్య, యూత్ అధ్యక్షుడు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

రామారెడ్డి : మండల కేంద్రంలోని 11వ వార్డులో శనివారం సిసి రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ దండబోయిన సంజీవ్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే సురేందర్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ, ఐదు లక్షలతో పనులు ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు గాయత్రి బాలరాజు, సుంకోజు గంగాధర్, గ్రామ బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు భానూరి నర్సారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తరాలు మారినా
పేదల బతుకులు మారలే

- గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి డిమాండ్



గుడిసెలు వేసుకున్న పేదలతో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

నవతెలంగాణ-బోధన్

తరాలు మారినా పేదల బతుకులు మారలేవని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. 50 ఏండ్లుగా పేదలు కిరాయి ఇండ్లల్లోనే నివసిస్తున్నారని, కానీ పాలకులు వారికి కనీసం 120 గజాల ఇంటి స్థలం కేటాయించకపోవడం దారుణమని మండిపడ్డారు. నెహ్రూనగర్‌లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం నెహ్రూనగర్‌లో చేపట్టిన భూ పోరాట కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. గుడిసెలు వేసుకున్న పేదలతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు నిలువ నీడ కల్పించకపోవడం సరికాదని అన్నారు.

వివరాలు మెయిన్‌లో..

కొనసాగుతున్న కంటిపరీక్షలు

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలం కృష్ణాజివాడిలో శనివారం వైద్యశాఖ అధికారులు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏండ్లు దాటిన వారిలో కంటి సమస్యలున్న వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూషణం ఎంపీటీసీ శాంతాబాయి వైద్యాధికారి రాజశేఖర్ సిబ్బంది శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న వడ్డీ..
పెండింగ్‌లో చెక్కు



- 10 నెలలుగా అందని షాదీముబారక్ చెక్కులు
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న లబ్దిదారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 10-11 నెలలుగా షాదీముబారక్ చెక్కులు పెండింగ్‌లో ఉండటంతో లబ్దిదారులకు ఎదురుచూపులు తప్పడం లేదు. చెక్కులు ఎప్పుడు ఇస్తారో తెలియక నిత్యం కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. పథకం కింద లక్షా ఒకవంద పదహారు రూపాయలు వస్తాయనే భరోసాతో అప్పులు చేసి పెండ్లి చేయగా.. సకాలంలో చెక్కులు అందక అప్పు చేసిన చోట వడ్డీ పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులను అడిగితే డబ్బులు రిలీజ్ కాలేవని బదులిస్తున్నారని, పాలకులు స్పందించి సకాలంలో చెక్కులు అందేవిధంగా చొరవ చూపాలని లబ్దిదారులు కోరుతున్నారు.

పేదింటి ఆడబిడ్డ పెండ్లి ఆ కుటుంబీకులకు భారం కావొద్దనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు శ్రీకారం చుట్టింది. పథకం ప్రారంభంలో రూ.51 వేలు చెల్లించగా.. అనంతరం రూ.75 వేలకు పెంచింది. తాజాగా ఒక్కో లబ్దిదారుకు రూ.1,00,116 పెండ్లి సాయం కింద అందజేస్తుంది. కాగా పథకంలో అమల్లో పలు చోట్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. సకాలంలో చెక్కులు అందడం లేదని లబ్దిదారులు వాపోతున్నారు. ఇందల్‌వాయి, డిచ్‌పల్లి మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలో ఉన్న ముస్లింలకు షాదీముబారక్ చెక్కులు అందడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పెండ్లి చేసి దాదాపు 10 -11 నెలలవుతున్నా ఇప్పటికీ చెక్కులు రాకపోవడంతో ఎప్పుడెప్పుడు వస్తాయోఅని ఎదురు చూడక తప్పడం లేదు. ముఖ్యమంత్రి నుండి మొదలుకొని మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పలు సందర్భాలలో నేను మామ కట్నం కింద దరఖాస్తులు చేసుకున్న వెంటనే డబ్బులు అందజేస్తామని ప్రకటనలు చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో షాదీముబారక్ చెక్కులు ఇంకా అందడం లేదని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో చెక్కుల కోసం తహసీల్దార్ కార్యాలయానికి చెప్పులరిగేలా తిరుగుతున్నారు. తమ కార్యాలయంలో ఏమి పెండింగ్‌లో లేవని అంతా ఆర్డిఓ కార్యాలయానికి పంపించినట్టు తహసీల్దార్ కార్యాలయం నుంచి సమాధానం వస్తుంది. ఆర్డీవో కార్యాలయంలో విచారిస్తే.. నిధులు రాక చెక్కులు పెండింగ్‌లో ఉన్నట్టు చెబుతున్నారు. గతంలో త్వరగానే వచ్చే ఈ షాది ముబారక్ డబ్బులు ఇప్పుడు దాదాపు ఏడాది గడిచినప్పటికీ రావడంలేదని మరికొందరు వాపోతున్నారు. డబ్బులు వస్తాయనే నమ్మకంతో అప్పు చేసి మరీ పెండ్లి చేశామని, ప్రస్తుతం చెక్కు రాకపోవడంతో వడ్డీ పెరుగుతోందని వాపోతున్నారు. ముస్లింలకు అతిపెద్ద పండుగ రంజాన్ మాసం వస్తుందని, దాని కంటే ముందే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు సకాలంలో చెక్కులు అందజేయాలని లబ్దిదారులు కోరుతున్నారు.

చెక్కులు రాగానే అందజేస్తాం

టీవీ రోజ. ఇందల్‌వాయి తహసీల్దార్

తహసీల్దార్ కార్యాలయంలో ప్రస్తుతం దరఖాస్తులు, చెక్కులు ఏమీ పెండింగ్‌లో లేవు. నివేదికను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు పంపిస్తున్నాం. నిధులు వచ్చిన వెంటనే చెక్కులు జనరేట్ అవుతాయి. అవి రాగానే లబ్దిదారులకు సమాచారం ఇచ్చి పంపిణీ చేస్తాం.

ఇంకా రాలేవంటున్నారు

అమ్మది బేగం. తిర్మన్‌పల్లి. ఇందల్‌వాయి మండలం

మా బిడ్డ పెండ్లి చేసి 10 నెలలవుతుంది. ఇప్పటికీ చెక్కు రాలేదు. చెక్కు వస్తదనే ఆశతో ఎదురుచూస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే ఇంకా చెక్కు రాలేదని చెబుతున్నారు. కొన్ని రోజుల్లో రంజాన్ మాసం ప్రారంభమవుతుంది. అప్పు తీసుకొచ్చిన దగ్గర సకాలంలో డబ్బులు కడితేనే మళ్లీ అప్పు పుట్టుతది. తొందరగా చెక్కు వచ్చే విధంగా చూడాలి.

ప్రజల వద్దకు ఆర్టీసీ



నవతెలంగాణ-ఆర్మూర్(వేల్పూర్)

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ నూతనంగా ప్రవేశపెట్టిన ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని మండలంలోని మోతె గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ప్రజల కోసమే బస్సులు నడుపుతోందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రజిత చంద్రమోహన్, ఉపసర్పంచ్ రాజేష్‌రెడ్డి, వీడీసీ ప్రెసిడెంట్ నర్సారెడ్డి, వీడీసీ మెంబర్ రాజేశ్వర్, రాజేందర్, గ్రామస్తులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-నవీపేట్

పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొల్దా గ్రామంలో బైకాన్ రాములు (56) చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్టు ఏఎస్సై మోహన్ రెడ్డి శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పొల్దా గ్రామానికి చెందిన రాములు మద్యానికి బానిసై అప్పులు చేయగా భార్య అప్పులు ఎందుకు చేస్తున్నావని ప్రశ్నించడంతో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు జిల్లా కేంద్ర ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. కుమారుడు నరేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్సీ కవితపై కక్షసాధింపు చర్యలు

బండిసంజయ్ నోరు అదుపులో పెట్టుకో..

- ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు తగవు
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మలు దహనం
- చర్యలు తీసుకోవాలని పోలీసులకు బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

బండిసంజయ్‌పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై అనుచిత, అసభ్యకర పదజాలం ఉపయోగించి అవహేళన చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ సంజయ్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పలుచోట్ల దిష్టిబొమ్మలు దహనం చేశారు. అలాగే ఎంపీ సంజయ్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పలుచోట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు.



ఏర్గట్లలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

ధర్పల్లి : ఎంపీ సంజయ్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ధర్పల్లి సీఐ సైదాకు మండల కేంద్రానికి చెందిన జాగృతి నాయకుడు రవికాంత్ శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ పరమైన పదవిలో ఉంటూ సంజయ్ ఇలాంటి పదజాలం వాడటం బాధాకరమని అన్నారు. కనీసం ఓ మహిళ అని చూడకుండా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని తమ సత్తా ఏమిటో చూపిస్తామని అన్నారు.

బోధన్ : ఎమ్మెల్సీ , భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బోధన్ బీఆర్ఎస్ పార్టీ, సాలురా మండల శాఖ ఆధ్వర్యంలో పెగడపల్లి గ్రామంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టిబొమ్మను నాయకులు దహనం చేశారు. ఈ నిరసనలో మార్కెట్ కమిటీ చైర్మన్, వెంకటేశ్వరరావు దేశాయ్, వైస్ చైర్మన్ షకీల్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బుద్దే రాజేశ్వర్, సాలూర మండల టిఆర్ఎస్ అధ్యక్షులు గోగినేని నర్సయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సిర్ప సుదర్శన్, పెగడపల్లి సర్పంచ్ శంకర్, యువజన ఉపాధ్యక్షులు మేడి రవి, నాయకులు రామయ్య, పాషా, కమలాకర, భానుప్రకాష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బోధన్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఆర్మూర్ : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్సీ కవితపై కక్ష సాధింపు చర్యలకు నిరసనగా శనివారం బీజేపీ నాయకులు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్ మాట్లాడుతూ.. జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, బతుకమ్మను విశ్వవ్యాప్తం చేసిన కల్వకుంట్ల కవితపై కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపు అసంబద్ధ ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నందిపేట్ : బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్ అన్నారు. మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్రం ప్రభుత్వ చేతిలో సీబీఐ, ఈడీ కీలుబొమ్మలుగా మారాయని కక్ష కట్టి బెదిరింపులకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడం సిగ్గుచేటన్నారు. అనంతరం స్థానిక పీఎస్‌లో ఆయన ఫిర్యాదు చేసారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏర్గట్ల : ఎంపీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఏర్గట్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏర్గట్ల సర్పంచ్ గుల్లే లావణ్య గంగాధర్, మాజీ ఎంపీటీసీ జక్కని మధు సంధ్యారాణి మాట్లాడుతూ.. ఎంపీ బండి సంజయ్ మహిళ లోకాన్ని కించపరిచే విధంగా మాట్లాడారని, ఎంపీ కవితకు బేషరతుగా క్షమాపణ చెప్పకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, ఎంపీటీసీ జక్కని మధుసూదన్, అన్ని గ్రామాల సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ధర్పల్లి : పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిజామాబాద్ రూరల్ : కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌పై ఫిర్యాదు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎస్ఐ లింబాద్రికి శనివారం ఫిర్యాదు చేశారు. అలాగే మల్లారం డెంటల్ కాలేజ్ దగ్గర నిరసన చేపట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

కమ్మర్‌పల్లి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. మండల కేంద్రంలోని 63వ నంబర్ జాతీయ రహదారిపై హాసాకొత్తూరు చౌరస్తా వద్దకు భారీ సంఖ్యలో తరలివచ్చిన మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుడిసె అంజమ్మ, సర్పంచ్ గడ్డం స్వామి, ఏనుగు రాజేశ్వర్, పాలెపు రవి కిరణ్, కొత్తపల్లి రఘు, ఆవారి గంగారెడ్డి, అవారి మురళి, చిలుకూరి మారుతి, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు కేంద్రబిందువు..

భీంగల్ : కక్షపూరిత రాజకీయాలకు కేరాఫ్ మోడీ సర్కారు అని జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి అన్నారు. ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ బద్ధ సంస్థలను గుప్పిట్లో పెట్టుకుని రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే పనిగా పెట్టుకుని రాష్ట్రలలోని ప్రభుత్వాలను కూలదోయడం కోసం చేయని ప్రయత్నాలు లేవని తెలిపారు. ఇందులో భాగంగానే మొన్న మహరాష్ట్రలో ప్రభుత్వాన్ని కూల్చరన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు నర్సయ్య లక్ష్మణ్, నాయకులు సురెందర్, శివసారి నర్సయ్య కవిత గంగాధర్, నాయకులు ఉన్నారు.



కమ్మర్‌పల్లిలో..



నిజామాబాద్ రూరల్ : పోలీసులకు నాయకుల ఫిర్యాదు

అక్రమ నియామకాలను వెంటనే రద్దు చేయాలి

- భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవీయం విఠల్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రవీందర్ గుప్తాపై చర్యలు తీసుకోవాలని, అక్రమ నియామకాలను రద్దు చేయాలని భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవీయం విఠల్ డిమాండ్ చేశారు. శనివారం అడ్మిన్ భవనం వద్ద వీసీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా విఠల్ మాట్లాడుతూ యూనివర్సిటీలో ప్రభుత్వం అనుమతి లేకుండా నోటిఫికేషన్ లేకుండానే డబ్బుల కోసం పోస్టులను భర్తీ చేస్తున్నారని వివరించారు. వెంటనే దొడ్డిదారిన భర్తీ చేసిన పోస్టులను రద్దు చేయాలని, యూనివర్సిటీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వైస్ ఛాన్సలర్ రవీందర్ గుప్తాపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఇంచార్జి రమణ, సూరజ్, నాయకులు విజయ్, రవి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బుద్దె రాజేశ్వర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బోధన్

భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకులు, మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు బుద్దె రాజేశ్వర్ 53వ జన్మదిన వేడుకలను సాలూర మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తల గ్రామస్తుల సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి హాజరైన ప్రజాప్రతినిధులు, మిత్రులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వీఆర్ దేశాయ్, మండల అధ్యక్షులు నర్సయ్య, వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సాలూర షకీల్, డీసీసీబీ డైరెక్టర్ శరత్, మండల కార్యదర్శి సుదర్శన్, బీఎస్సీ నాయకులు పాండు, నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

త్వరలో టీడీపీ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వర్ని

టీడీపీ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా వర్ని మండల టీడీపీ సెక్రెటరీ, ఎస్సీ సెల్ కన్వీనర్ విట్టల్‌కు ఇంటింటి మేనిఫెస్టో పత్రాలను అందజేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో త్వరలో టీడీపీ మేనిఫెస్టో ఇంటింటికీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలో టీడీపీని బలోపేతం చేయడానికి ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు మండల కన్వీనర్ విట్టల్ తెలిపారు. ఆయనతో పాటు రుద్రూర్ మండలాధ్యక్షులు ఇందూరు సాయిలు తదితరులున్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి.. వరం

- ఎమ్మెల్సీ వి.గంగాధర్‌గౌడ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిదని ఎమ్మెల్సీ వి.గంగాధర్‌గౌడ్ అన్నారు. శనివారం డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్.డి గ్రామానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన నలుగురికి ఎమ్మెల్సీ వి.గంగాధర్‌గౌడ్ చెక్కులను ఆయన స్వగృహంలో అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పాపాయి తిరుపతి, ఉప సర్పంచ్ యేంకనోల్ల రమేష్, బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు ప్రమోద్, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు రవి, కె.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ వీజీగౌడ్

ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ వీజీగౌడ్..

మండలంలోని నర్సింగ్‌పూర్ గ్రామంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ వార్షికోత్సవాల్లో మూడవ రోజు ఎమ్మెల్సీ వి.గంగాధర్‌గౌడ్ పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాపాయి తిరుపతి, నర్సయ్య, రాంపూర్.డి ఉప సర్పంచ్ యేంకనోల్ల రమేష్, తిర్మన్‌పల్లి మాజీ సర్పంచ్ ఎ.గంగాగౌడ్, రవి, గంగాధర్, నల్లవెల్లి సాయన్న తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు పిల్లలకు

సమయం కేటాయించాలి

- నగర మేయర్ దండు నీతు కిరణ్
- ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్‌లో 'గ్రాడ్యుయేషన్ డే సెర్మనీ'

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

టీచర్లు పాఠశాలలో విద్యను నేర్పిస్తారని ఇంటికి వచ్చిన తరువాత తల్లిదండ్రులు పిల్లల గురించి సమయం కేటాయించాలని నగర మేయర్ దండు నీతు కిరణ్ అన్నారు. ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్‌లో 'గ్రాడ్యుయేషన్ డే సెర్మనీ' కార్యక్రమాన్ని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ నీతూ కిరణ్, డిప్యూటీ మేయర్ ఇద్రీస్‌ఖాన్ విచ్చేసి విద్యార్థులకు అకాడమిక్ సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ నీతూ కిరణ్ మాట్లాడుతూ.. టీచర్లు పాఠశాలలో విద్యను నేర్పిస్తారని ఇంటికి వచ్చిన తరువాత తల్లిదండ్రులు పిల్లల గురించి సమయం కేటాయించాలని, పిల్లలకు ఇంటి వాతావరణం ఎలా ఉంటే అలా తయారవుతారని, ఇంటి వద్ద మంచి వాతావరణం నెలకొనెల తల్లిదండ్రులు చూడాలన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అబ్దుల్ మాలిక్ షారీఫ్, ప్రిన్సిపాల్ గంగా కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ సారా ఫాతిమా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



గ్రాడ్యుయేషన్ డే సెర్మనీలో పాల్గొన్న విద్యార్థులు

వాలీబాల్ పోటీలు ప్రారంభం



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ముస్కు భూమేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

కీ.శే.వేముల సురేందర్‌రెడ్డి స్మారక మెమోరియల్ జూనియర్ స్థాయి వాలీబాల్ పోటీలను శనివారం ఉదయం ముప్కాల్ మండల కేంద్రంలోని చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు ముస్కు భూమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, జిల్లా కబడ్డీ ఉపాధ్యక్షులు కె.గంగాధర్, ఉప సర్పంచ్ బ్రమ్మదండి లింగం, మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ముస్కు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని నల్లూర్ గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం చేపట్టారు. పార్లమెంట్ వ్యవహారాల ఇంచార్జ్ దేగాం యదాగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ పార్టీ అధికారంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ వ్యవహారాల ఇంచార్జ్ దేగాం యదాగౌడ్, టీడీపీ మండలాధ్యక్షులు డాక్టర్ రాములు, గోపిడి రాజన్న, జక్కుల రాజేశ్వర్, స్థూల లింబద్రి, సురేష్‌రెడ్డి, సామ మధు, గంగారాం, గోపి కిషన్, షేర్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆధ్వర్యంలో సన్మానం



ఆకుల రాజుకు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో ఇటీవలే సర్వసమాజ్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ప్రతినిధి ఆకుల రాజు లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు చెపుర్ గణేష్, వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతిలు వారికి ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆకుల రాజు మాట్లాడుతూ.. లయన్స్ గ్రీన్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో అనేక సేవ కార్యక్రమాలు నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సన్మానించిన లయన్స్ గ్రీన్ ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి బుసం ప్రతాప్, కోశాధికారి పొల్కం వేణు, ప్రోగ్రాం చైర్మన్ దాచేపల్లి సంతోష్, క్యాబినెట్ సభ్యులు డీకే రాజేష్, గుజరాతి ప్రకాష్, రామకృష్ణ, లిల్లీపుట్, ఆల్జాపూర్ రాజేష్, సంతాని విజయ్, అరవింద్, నవనాత్ సాగర్, నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి రూ.50 వేలు విరాళం



విరాళాన్ని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయానికి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింత గణేష్ రూ.50వేల విరాళం అందజేశారు. శనివారం విరాళం మొత్తాన్ని అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మనసున్న మానవతావాది, అటు ప్రజాసేవలో ఇటు ఆధ్యాత్మిక సేవలో తన వంతు సహకారం అందిస్తున్న వ్యక్తి చింత గణేష్ అని తెలిపారు. ఆలయ నిర్మాణానికి విరాళం అందించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, చింత గణేష్ దంపతులను శాలువాతో సత్కరించి అభినందించారు. వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బద్దం రాజేష్, బద్దం రాజశేఖర్, మల్యాల సుభాష్‌గౌడ్, హల్దే శ్రీనివాస్, తీగల హరీష్, మంగళి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

హాల్‌టికెట్స్‌ను ఆన్‌లైన్‌లో పొందుపరచాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఇంటర్మీడియట్ విద్యార్థుల హాల్ టికెట్స్ ఆన్లైన్‌లో పొందుపరిచి విద్యార్థులే తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు నగర కమిటీ డిమాండ్ చేసింది. శనివారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పి.డి.ఎస్.యు. నగర ప్రధాన కార్యదర్శి నవీన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యాసంస్థలు తమ ఫీజుల వసూళ్లకై విద్యార్థులపై మానసికంగా హింసకు గురి చేస్తూనే ఉన్నాయని అన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో నగర నాయకులు తిరుమలేష్, రాహుల్, ప్రణీత్, శశికుమార్, అబ్దుల్ కరీం, రాజేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


కుటుంబీకులతో మాట్లాడుతున్న మదన్‌మోహన్

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామానికి చెందిన కంది జ్యోతి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.. వారి కుటుంబాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మదన్ మోహన్ శనివారం పరామర్శించారు. కుటుంబీకులకు మనోధైర్యం ఇచ్చారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

నేడు, రేపు కమ్మర్‌పల్లిలో రేవంత్ రెడ్డి పర్యటన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కమ్మర్ పల్లి మండలంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రెండు రోజుల పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. శనివారం రాత్రి మండల కేంద్రం కమ్మర్ పల్లి లో బస చేసిన రేవంత్ రెడ్డి ఆదివారం ఉదయం 9 గంటలకు భీమ్ గల్ లో లింబాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో దర్శనం చేసుకొని కమ్మర్ పల్లి తిరిగి వస్తారు. కమ్మర్ పల్లిలో హాసా కొత్తూరు రోడ్డులో ఉదయం 11 గంటలకు రైతు సదస్సులో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు కాంగ్రెస్ నాయకులతో సమావేశంలో పాల్గొంటారు. సోమవారం ఉదయం 8 గంటలకు కమ్మర్ పల్లి నుంచి హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ప్రారంభించి ఉప్లూర్ లో మధ్యాహ్నం 11 గంటలకు భోజన విరామంలో ఆగి, తిరిగి సాయంత్రం 4 గంటలకు ఉప్లూర్ నుంచి పాదయాత్ర మొదలుపెట్టి ఏర్గట్ల మండల కేంద్రానికి చేరుకొని అక్కడ కార్నర్ మీటింగ్ లో పాల్గొంటారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి తెలిపారు.

గిరిజనుల అభివృద్ధికి చేయూత

- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్


పనులు ప్రారంభిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి


మాట్లాడుతున్న పోచారం

గిరిజనుల అభివృద్ధి, సంస్కృతి, సాంప్రదాయాలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నసూరుల్లాబాద్ మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల ఆవరణలో శ్రీ రామ్ రావు మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, బాబురావు మహారాజ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో శ్రీ రామ్ రావు మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా బాన్సువాడ నియోజకవర్గంలో గిరిజనుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తున్నట్టు చెప్పారు.

బాన్సువాడ నియోజకవర్గ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఉన్న సాగునీటి శాఖ కు చెందిన కోట్ల విలువైన భూమిని గిరిజన సంక్షేమభివృద్ధికి కేటాయిస్తూ ఐదు కోట్లతో గిరిజన పాఠశాల నిర్మించినట్టు గుర్తుచేశారు. అదే స్థలంలో గిరిజన యువకుల కోసం మరో ఐదు కోట్లతో గిరిజన యువ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అలాగే గిరిజన గురుకుల పాఠశాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో ఏడు కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. త్వరలో పనులు ప్రారంభమైతాయన్నారు. అలాగే బాలికల గురుకుల పాఠశాల బాన్సువాడ మండలంలో మంజూరు అయిందని త్వరలో బాలికల గురుకుల పాఠశాల ఆశ్రమ పాఠశాల భవనం పనులు ప్రారంభమైతాయని అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, కిష్టారెడ్డి, ఎంపీపీ పాల్త్య విఠల్, మైలారం సొసైటీ అధ్యక్షుడు పేరుకా శ్రీనివాస్ జిల్లా కొటేషన్ నెంబర్ మజీద్, నాచుపల్లి, దుర్కి ,నసురుల్లాబాద్, సొసైటీ చైర్మన్ లు సుదీర్ బాబు, దివిటీ శ్రీనివాస్ యాదవ్, గంగారాం, నాయకులు, ప్రతాప్ సింగ్, కంది మల్లేష్, లక్ష్మి నారాయణ గౌడ్, మైషాగౌడ్, గిరిజన నాయకులు తదితరులు హాజరయ్యారు.

‘బలగం’తో బలం

- బలగం సినిమా చూసిన 56 కుటుంబాలు


సినిమా థియేటర్ వద్ద చెలిమెల బలగం

నవతెలంగాణ-ధర్పల్లి

పల్లె ప్రజలు, కుటుంబ బాంధవ్యాల విలువ తెలియజేస్తూ తెలంగాణ సాంస్కృతీ సాంప్రదాయాలపై వేణు దర్శకత్వంలో దిల్‌రాజు బ్యానర్‌లో రూపొందించిన బలగం సినిమాకు రోజురోజుకూ క్రేజ్ పెరుగుతోంది. ఈ సినిమాను కుటుంబీకులతో కలిసి చూసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. కాగా ధర్పల్లి మండల కేంద్రానికి చెందిన చెలిమెల వారి ‘బలగం’ సమేతంగా శనివారం సినిమాను చూశారు. 56 కుటుంబీకులు.. సుమారు వంద మంది కలిసి సినిమాను చూసేందుకు బస్సుల్లో, బైక్‌ల మీద జిల్లా కేంద్రంలోని థియేటర్‌కు తరలివెళ్లారు. తలరివెళ్లిన అజయ్, రాకేశ్, గంగాధర్, నర్సయ్య రాములు, రాము, శ్రీనివాస్‌తో పాటు చెలిమెల వారి పరివారం తరలివెళ్లారు.

బండిసంజయ్ దిష్టిబొమ్మ దహనం


ఎల్లారెడ్డిలో దిష్టిబొమ్మ దహనం చేసి నినాదాలు చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/గాంధారి

ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ అనుచితమైన వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఎల్లారెడ్డి పట్టణంలో శనివారం ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళపై అణిచితమైన వ్యాఖ్యలు చేసినందుకు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఎమ్మెల్సీ కవిత తప్పు చేసి ఉంటే ఈడి ముందుకు ఎందుకు హాజరవుతారని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కవితపై కక్షగట్టి అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సింగల్ విండో చైర్మన్ నరసింహులు మున్సిపల్ కౌన్సిలర్లు, మండల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధారి : ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు సంజయ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ నాయకులు గాంధారి పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఎస్సై రాజారాం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల ఎంపీపీ రాధా బలరాం, జడ్పీటీసీ సభ్యులు శంకర్ నాయక్, ఉమ్మడి జిల్లాల డిసిసిబి డైరెక్టర్ సాయికుమార్, గాంధారి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మమ్మాయి సంజీవ్ యాదవ్, ఎంపిటిసి సభ్యులు పత్తి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శివాజీ రావు తదితరులు పాల్గొన్నారు.



గాంధారి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

నలంద పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు


జ్యోతిప్రజ్వాలన చేసి కార్యక్రమం ప్రారంభిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు తమ బాల్యాన్ని నలంద హైస్కూల్‌తో ఉన్న అనుబంధాలను వెలిబుచ్చారు. ప్రతి ఒక్క విద్యార్థి వారి మనోభావాలను ఉపాధ్యాయులతో గల రిలేషన్‌ను తెలియచేస్తూ రాబోయే రోజుల్లో వారి ఫ్యూచర్ అంబిషన్ తెలియచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ప్రస్తుత 10వ తరగతి విద్యార్థులకు మరో 20 రోజుల్లో పబ్లిక్ పరీక్షలు ఉన్న నేపథ్యంలో అందరూ ఇష్టపడి చదవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ సాగర్ మాట్లాడుతూ.. పదవ తరగతి స్కూల్ లైఫ్‌కు ముగింపు కానీ.. భవిష్యత్తుకు పునాది అని తెలిపారు. కరస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ.. హార్డ్ వర్క్ గురించి తన సొంత అనుభవాలను విద్యార్థులకు తెలియజేస్తూ ఆధునిక కాలంలో ప్రతి విద్యార్థి మాథ్స్, సైన్స్ సబ్జెక్ట్స్‌పైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య నేర్పాలి

- వాసవి హైస్కూల్‌లో సెలబ్రేషన్స్



సాంస్కృతిక కార్యక్రమంలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-మద్నూర్

విద్యార్థులకు చిన్నతనం నుంచి విలువలతో కూడిన విద్య నేర్పాలని ముఖ్యఅతిథిగా హాజరైన వక్త సుధీర్ శాస్త్రో అన్నారు. మద్నూర్ మండల కేంద్రంలో గల శ్రీ వాసవి హై స్కూల్‌లో శనివారం అన్యువల్, ఫేర్‌వెల్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సెలబ్రేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్ శాస్త్రో విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మోటివేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ప్రత్యేకంగా తల్లిదండ్రుల కష్టం, ఉపాధ్యాయుల ఆప్యాయత పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరికి ఆస్తి ముఖ్యం కాదని చదువుకుంటే అదే ఆస్తిగా పనిచేస్తుందని తెలియజేశారు.

మండల కేంద్రంలో గల శ్రీ వాసవి హై స్కూల్ మేనేజ్మెంట్ ముగ్గురు టీచర్లు విద్య పట్ల ఎంతో అవగాహన కలిగినవారని వీరితో ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు విలువలతో కూడిన చదువు అందించడంలో వారు గొప్పవారని వారిని పొగిడారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యాక్ర మాలు అలరించాయి. 2021-2022 సంవత్సరంలో 10వ తరగతిలో పాఠశాల విద్యార్థి లావణ్య 10/10 జీపీఏ సాధించినందుకు ఆ విద్యార్థికి పాఠశాల తరపున 6,500 ప్రైజ్ మనీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు సుధీర్ శాంద్రతో పాటు బోధన్ విజేత కాలేజ్ యజమాని రమణారెడ్డి హైదరాబాద్ ఎస్ఆర్ఎస్ కు చెందిన సీతారాం వాసవి హై స్కూల్ కరస్పాండెంట్ ఉమాకాంత్, డైరెక్టర్ శశికాంత్, ప్రిన్సిపాల్ వినోద్, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హజారుద్దీన్ ఖబడ్దార్

- పార్టీలో చిచ్చుపెట్టాలనే చూస్తే ఊరుకోబోం : కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-గాంధారి


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఈ జిల్లాకు, నియోజకవర్గానికి సంబంధం లేని హజారుద్దీన్.. కాంగ్రెస్ పార్టీలో చిచ్చుపెట్టాలని చూస్తే ఖబడ్దార్ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గాంధారి మండల కేంద్రంలో పలువురు నాయకులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నియోజకవర్గానికి, ఈ పార్లమెంట్ పరిధికి అసలు సంబంధం లేని వ్యక్తిని తీసుకువచ్చి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీలో చిచ్చు పెట్టాలని చూస్తున్నారన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ పరిధిలో పార్టీ ఇన్‌చార్జిగా అంజన్‌కుమార్ యాదవ్‌ను నియమించినట్టు గుర్తు చేశారు. ఈ విషయం కూడా తెలియకుండా తీసుకొచ్చి చేరికల ప్రోగ్రాం పెట్టి అయోమయానికి గురిచేస్తున్న మదన్ మోహన్ రావుకు రాబోయే రోజులల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాకర్తలు తగిన బుద్ధిచెప్తారని అన్నారు. అజారుద్దీన్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్లో టికెట్లు బ్లాక్‌లో అమ్ముకున్న దొంగ అని.. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ పెద్దలు షబ్బీర్ అలీ మీదనే అనుచిత వ్యాఖ్యలు చేయడం అదేవిధంగా అధిష్టానం ఆదేశిస్తే కామారెడ్డి నియోజకవర్గంలో పోటీ చేస్తానని కార్యకర్తలను అయోమయానికి గురిచేయడం తగదని, త్వరలో గుణపాఠం చెబుతామని అన్నారు. కార్యక్రమంలో గాంధారి మండలం ఎంపీటీసీ బాలరాజ్, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మదర్, జనార్దన్ రెడ్డి, ఆఫీజ్, మోహన్ నాయక్, లైన్ రమేష్, గణేష్ నాయక్ సంగం రాజు జశ్వంత్ గౌడ్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

బాలసాహిత్య సృజనలో మేటి.. కాసర్ల

జై విజ్ఞాన్ పుస్తక పరిచయ సభలో వక్తలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా సాహిత్య రంగంలో గత 30 ఏండ్లుగా సేవలు అందిస్తున్న డా.కాసర్ల అభినందనీయులని తెలంగాణ విశ్వవిద్యాలయం ఆచార్యురాలు డా.వి.త్రివేణి అన్నారు. శనివారం ఇందూర్ యువత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో, సంస్థ కార్యాలయంలో డా.కాసర్ల నరేశ్‌రావు రచించిన జై విజ్ఞాన్ పుస్తక పరిచయ సభను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆవిష్కర్తగా వచ్చిన డా.త్రివేణి మాట్లాడుతూ.. తెలంగాణ సాహిత్యంలో నాటికల సాహిత్యం ప్రత్యేకంగా గుర్తించదగినదని, అందులోనూ బాలల కోసం నాటికలను రాయడం గొప్ప విషయమని, డా.కాసర్ల రాసిన ఈ నాటికల పుస్తకం సాహిత్య చరిత్రలో నిలబడిపోతుందని, ప్రతి పాఠశాలలో ఈ జై విజ్ఞాన్ పుస్తకం ఉండాలని, నేటి తరం బడిపిల్లలు ఈ నాటికలను నేర్చుకొని ప్రదర్శించాలని వారు కోరారు. సభలో ఆత్మీయాతిథిగా పాల్గొన్న కథారచయిత దారం గంగాధర్ మాట్లాడుతూ.. నాటిక రచన చాలా కష్టమైన ప్రక్రియ అని, దీనిని కాసర్ల సమర్థవంతంగా నిర్వహించారన్నారు. పుస్తక సమీక్ష చేసిన ప్రముఖకవి గంట్యాల ప్రసాద్ మాట్లాడుతూ.. సంపూర్ణ సాహితీవిలువలతో ఉన్న ఈ నాటికలు విద్యార్థులలో సామాజిక స్పృహను, నైతిక రీతులను అందిస్తాయని సోదాహరణంగా సభ ముందుంచారు. వ్యాఖ్యానరత్న వి.పి.చందన్‌రావు సభకు అధ్యక్షత వహిస్తూ, నిరంతర సాహితీసృజన కారులు డా.కాసర్ల అని అన్నారు. సభకు ఇందూరు యువత అధ్యక్షులు సాయిబాబు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ‘జై విజ్ఞాన్’ పుస్తక రచయిత డా.కాసర్ల నరేశ్ రావును సాహితీసంస్థల ప్రతినిధులు, కవులు ఘనంగా సన్మానించారు. కవి కాసర్ల ఈ సభను విజయవంతం చేసిన సాహితీ లోకానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సభలో కవులు డా.గణపతి అశోక శర్మ, డా.బలాష్ట్ మల్లేశ్, డా.బోయిన్‌పల్లి ప్రభాకర్, తొగర్ల సురేశ్, యస్.సాయిప్రసాద్, కందకుర్తి ఆనంద్, రమణాచారి, ఎనగందుల లింబాద్రి, చెన్న శంకర్, కె.రజిత, గుండారం ఉపాధ్యాయులు ఆరోగ్యరాజ్, ఇందిరా, పీటర్ రాజు, సంస్థ ప్రతినిధులు రామేశ్వర్‌రెడ్డి, సంజీవన్ రావు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన
రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్‌బాల్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-ఆర్మూర్

37వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడా పోటీలు ఆల్ ఫోర్స్ నరేంద్ర స్కూల్ నందు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా అడహక్ కమిటీ చైర్మన్ గంగా మోహన్ చక్రు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి క్రీడల ద్వారా శారీరక మానసిక అభివృద్ధి జరుగుతుందని, క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకొని ఓడిపోయిన క్రీడాకారులు మళ్లీ గెలుపు కోసం ప్రయత్నం చేయాలని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, మాట్లాడుతూ ఈ క్రీడా పోటీల నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి త్వరలో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి , నరేంద్ర హై స్కూల్ చైర్మన్ బద్దం లింగారెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నా , నిజాంబాద్ జిల్లాయువజన మరియు క్రీడా అభివృద్ధి అధికారి ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

బాలింత మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే కారణం : కుటుంబ సభ్యుల ఆరోపణ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రసం కోసం వెళ్లిన గర్భిణీ.. మగ బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత మృతి చెందింది. ఈ ఘటన ఘటన ఎల్లారెడ్డి ఆస్పత్రిలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామానికి చెందిన అనురాధకు శుక్రవారం రాత్రి పురటి నొప్పులు రావడంతో ఆమె కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రి వైద్యులు నార్మల్ డెలివరీ చేయగా బాబుకు జన్మనిచ్చింది. డెలివరీ అనంతరం బలింత ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఆసుపత్రి, వైద్యులు సిబ్బంది కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. బాలింత అనురాధను అంబులెన్స్‌లో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందిందని తెలిపారు. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే సమయానికి వైద్యులు సిబ్బంది పట్టించుకోకపోవడం వల్లనే అనురాధ మృతిచెందిందని కుటుంబీకులు, బంధువులు ఆరోపించారు.

ఈ విషయమై డాక్టర్ రవీంద్ర మోహన్ వివరణ కోరగా.. శుక్రవారం రాత్రి డెలివరీ కోసం వచ్చిన మహిళ అనురాధకు నార్మల్ డెలివరీ చేశామని తెలిపారు. డెలివరీ అయిన తర్వాత రక్తస్రావం ఎక్కువ కావడంతో చికిత్స చేసి కుట్లు వేశామని అనంతరం బాలింత ఛాతిలో నొప్పి ఉందని తెలపడంతో మెరుగైన చికిత్స కోసం కామారెడ్డికి తరలించామని తెలిపారు.

ప్రేమించానని మొఖం చాటేశాడు

- యువకుడి ఇంటి ఎదుట యువతి బైటాయింపు


యువకుడి ఇంటి ఎదుట బైటాయించిన యువతి

నవతెలంగాణ-వర్ని

పదేండ్లుగా ప్రేమలో ఉన్నాం. పెండ్లి చేసుకునేందుకు సిద్ధపడగా తల్లితండ్రుల మాటలతో మొఖం చాటేశాడని ఆరోపిస్తూ యువతి.. యువకుడి ఇంటి ఎదుట బైటాయించింది. ఈ ఘటన మోస్రా మండలం గోవూర్‌లో శనివారం చోటుచేసుకుంది. యువతి వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నరేశ్, గంగోత్రి పదేండ్లుగా ప్రేమించుకుంటున్నారు. కులాలు వేరు కావడంతో యువకుడి ఇంట్లో పెండ్లికి అంగీకరించకుండా యువకుడిని బెదిరించినట్టు తెలిపారు. దీంతో తనను పెండ్లి చేసుకోవాలని యువతి యువకుడి ఇంటి ఎదుట మహిళా సంఘాలతో కలిసి బైటాయించింది. తనకు న్యాయం చేయాలని కోరింది. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినట్టు తెలిపింది. సర్పంచ్, గ్రామపెద్దతు స్పందించి న్యాయం చేయాలని కోరుతుంది.

విద్యార్థి దశ చాలా కీలకమైనది

నవతెలంగాణ-సిరికొండ

విద్యార్థి దశ చాలా కీలకమైనదని విద్యార్థి దశలోనే భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రొఫెసర్ జి రవీందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడుకోలు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సానుకూల దృక్పథాన్ని అలవర్చుకొని ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే రేపటి సమాజానికి మనుగడనిచ్చి, మానవీయ విలువల ఉన్న పౌరులుగా ఎదుగుతారని అన్నారు. మన ప్రాంతం మన కుటుంబ నేపథ్యం, వ్యక్తిగత పరిస్థితులు ఏవి కూడా మన ఎదుగుదలకు ఆటంకం కాకూడదని మన పట్ల సమాజానికి చేయూతనిచ్చే అంశాలలో మనదైన భాగస్వామ్యం ఉండాలన్నారు. సహజ వనరులను సద్వినియోగపరచుకుంటే ప్రగతి పతం వైపు ప్రయాణిస్తామని విద్యార్థి దశలో సమయాన్ని సక్రమంగా వినియోగించుకుంటేనే విజయాన్ని సాధిస్తామని అన్నారు. ఎంచుకున్న మార్గం, ఆశయ సాధన, ప్రకృతి నియమాలు, కష్టపడితే విజేతలవుతారు అన్నారు. మారుమూల ప్రాంతం, సాధారణ కుటుంబాల నుండి అసాధారణ స్థాయిలో ఏదిగిన గొప్ప గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని మంచి స్థాయిలో ఎదగాలని ఆయన అన్నారు. మన చేతులే మన విజయాలకు చప్పట్లు కొట్టేలా రేపటి సమాజానికి దశ దిశను నిర్దేశించే స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు మనకు స్ఫూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావుట్ల నర్సయ్యయ్య రెడ్ క్రాస్ బాధ్యులు కే సాల్మన్, తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ఎం రవీందర్ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం నరేందర్, సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శ్రీ వెంకటేశ్వర మందిరం వద్ద ప్రారంభించినట్టు సర్పంచ్ లతా దేవరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి జక్రాన్‌పల్లి ఎంపీపీ శ్రీమతి కుంచాల విమల రాజు హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, మండల కో ఆప్షన్‌మెంబర్ అక్బర్‌ఖాన్, సర్పంచ్ లతా దేవరాజు, ఎంపీటీసీ పోతే రాజు, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గ్రామ వీడీసీ, మాజీ సర్పంచ్ శేఖర్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జిరాయత్‌నగర్‌లో నివసించే రసజ్ఞకు సీఎంఆర్ఎఫ్ 20వేల చెక్కును అందజేసినట్టు కౌన్సిలర్ ఖాందేశ్ సంగీత శ్రీనివాస్ తెలిపారు. శనివారం చెక్కు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఖాందేష్ సత్యం, నర్సయ్య, గంగారెడ్డి, సాయిలు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు కడితేనే హాల్ టికెట్

- స్పష్టం చేస్తున్న యాజమాన్యాలు
- అయోమయంలో తల్లిదండ్రులు
- విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు : డీఐఈవో



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాలో పలు ప్రయివేట్ కళాశాలలకు అడ్డు అదుపూ లేకుండా పోయింది. ఈ నెల 15 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కళాశాలలో ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని పలు ప్రయివేటు కళాశాల యాజమాన్యాలు తేల్చిచెబుతుండటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

జిల్లాలోని పలు ప్రయివేటు కళాశాలలు ప్రస్తుతం ఫీజులు ఎవరైతే కడుతున్నారో వారికి హాల్ టికెట్లను ఇస్తున్నారు. ఫీజులు కట్టని వారికి హాల్ టికెట్లను ఇవ్వడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం హాల్ టికెట్లను ఇంటర్నెట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని చెబుతుంది. కానీ ఇంటర్నెట్‌లో కూడా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ కాలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కొంతమంది తల్లిదండ్రులు మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలని కోరుతున్నప్పటికీ కొన్ని యాజమాన్యాలు ఫీజు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని అంటున్నారు. వచ్చే సంవత్సరం కూడా అదే కళాశాలలో చదువుతాడు కాబట్టి హాల్ టికెట్ ఇవ్వడానికి ఇబ్బంది ఏముందని తల్లిదండ్రులు వాపోతున్నారు. జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ అధికారి సంబంధిత కళాశాలల యాజమాన్యాలకు ఆదేశాలు జారీచేసి హాల్ టికెట్లు ఇప్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు చెప్పిన కూడా ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని 15వ తేదీన పరీక్షలు ఉంటే కొంతమందికి 14వ తారీఖున హాల్ టికెట్లు ఇస్తామని చెబుతున్నారు. కాగా 14వ తేదీన హాల్ టికెట్లు ఇస్తే సెంటర్ ఎక్కడ ఉందో ఎలా చూసుకోవాలని విద్యార్థులు సతమతమవుతున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత కళాశాలలకు హాల్ టికెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు



ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం పరీక్షల నేపథ్యంలో తల్లిదండ్రులకు విద్యార్థులకు కళాశాలల యాజమాన్యాలు సహకరించి హాల్ టికెట్లను ఇవ్వాలని కళాశాలల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేస్తున్నాం. విద్యార్థులు ఒకవేళ ఫీజు కట్టని యెడల తల్లిదండ్రులను పిలిపించుకొని మాట్లాడి వారికి హాల్ టికెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. హాల్ టికెట్లు ఇవ్వకుంటే ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటాం.

– డీఐఈవో రఘురాజ్

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



మాట్లాడుతున్న స్పీకర్ పోచారం

నవతెలంగాణ-వర్ని

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేదింటి ఆడబిడ్డ పెండ్లిళ్లకు సంబంధించిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శనివారం బాన్సువాడలోని తన నివాసంలో పంపిణీ చేశారు.

డబుల్ బెడ్ రూమ్ చెక్కులు పంపిణీ చేస్తున్న స్పీకర్..

మోస్రా, చందూర్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రభుత్వం అందజేసిన డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం చేసుకున్న లబ్దిదారులకు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి బాన్సువాడలోని తన నివాసంలో శనివారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ డబుల్ బెడ్రూంలు కట్టుకునే విధంగా విడతల వారీగా త్వరలో రూ.3లక్షల నిధులతో ఇండ్లు నిర్మించుకునే విధంగా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి, మోస్రా ఎంపీపీ ఉమా శ్రీరాములు, మండల అధ్యక్షులు హనుమంతు రెడ్డి, చందూర్ మండల అధ్యక్షులు అంబర్ సింగ్, సర్పంచ్ సాయిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అశోక్, సర్పంచులు లక్ష్మాపూర్ సత్యనారాయణ, కారేగాం దేవి సింగ్, మేడిపల్లి రవి, గోవూర్ నరేందర్‌రెడ్డి, పలు గ్రామాల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

తపాలా జీవిత బీమాతో తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్

- నిజామాబాద్ సౌత్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్
- పథకాలలో చేర్పించడానికి గ్రామాల్లో అవగాహనా సదస్సులు



బీమాపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పోస్టాఫీసుల ద్వారా అందించే తపాలా జీవిత బీమా(పీఎల్ఐ), గ్రామీణ తపాలా జీవిత బీమా (ఆర్‌పీఎల్ఐ) పథకాలు ఇతర బీమా సంస్థలతో పోలిస్తే ఎక్కువ బోనస్ అందిస్తుందని నిజామాబాద్ సౌత్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని రాంపూర్ డి గ్రామంలో తపాలా శాఖ సిబ్బంది తపాలా జీవితబీమాపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు క్లుప్తంగా అవగాహన కల్పించారు. తపాలా జీవిత బీమా పథకం ద్వారా గత 140 ఏండ్లుగా ఎంతోమంది ప్రజలకు అతి తక్కువ ప్రీమియంతో బీమా సదుపాయం అందిస్తుందని తెలిపారు. రాంపూర్ తోపాటు ఇతర గ్రామాలకు చెందిన బీపీఎంలు స్వరూప, శ్రీలత, రామలక్ష్మి, సరికా, సురేఖ, నూర్ సింగ్, ఈడీఎంఎస్సీ శంకర్‌తో పాటు ఇతర తపాలా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

దేశ యువతే మన 'బలం.. భవిష్యత్'

- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



మెమోంటోను అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్

మన దేశ యువతే మన దేశపు బలం, భవిష్యత్తు అని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జిల్లా యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వాలు ప్రజల కోసమే పని చేస్తాయని, ప్రభుత్వాలను ఎన్నుకునేది ప్రజలేనని కనుక ప్రపంచంలోనే అత్యంత గొప్పదైన ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో జన్మించడం మనందరికీ గర్వకారణమన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న ఎన్నో పథకాలను ప్రజలు, ముఖ్యంగా యువతీయువకులు వినియోగించుకోవాలని సూచించారు. ఆత్మీయ అతిథిగా హాజరైన బోధన్ ఆర్డీవో రాజేశ్వరరావు మాట్లాడుతూ.. యువతీ యువకులు చదువుతోపాటు క్రీడలు, నైపుణ్యాభివృద్ధి విషయాలలో అవగాహన పెంచుకోవాలని, తద్వారా మన దేశ యువత మరింత శక్తివంతమైన దేశంగా మన దేశాన్ని మార్చగలరని కోరారు. ఈ కార్యక్ర మానికి అధ్యక్షోప న్యాసం చేసిన జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్ కేంద్ర ప్రభుత్వం యువతకు అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ సంవత్సరం సిరిధా న్యాల సంవత్సరంగా ప్రధానమంత్రి పిలుపునిచ్చారని, మనమందరం సిరి ధాన్యాలను మన నిత్యజీవితంలో ఆహారంగా చేర్చుకోవాలని, తద్వారా మన ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ రాచయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి కోర్సులను వివరించారు. కార్యక్రమంలో మిగతా వక్తలు జీ20 సమావేశాలకు భారత్ అధ్యక్షత వహించబోతున్న విషయాన్ని వివరించారు. యువతీయువకులు మాక్ పార్లమెంట్ సెషన్ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రంగారత్నం, వ్యవసాయ శాఖ అధికారి వాజీద్, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, సామాజిక కార్యకర్త పద్మాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందోర్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గం

నవతెలంగాణ-కంఠేశ్వర్

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిజామాబాద్ సందీప్ గార్డెన్స్‌లో శుక్రవారం రాత్రి జరిగిన క్లబ్ కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారి పి.లక్ష్మీనారాయణ చెప్పారు. క్లబ్ అధ్యక్షుడిగా జిల్కర విజయానంద్, కార్యదర్శిగా చింతల గంగాదాస్, కోశాధికారిగా మచ్చ రవీందర్ ఎన్నికయ్యారని పేర్కొన్నారు. ఉపాధ్యక్షులుగా చెన్న రవీంద్రనాథ్ గుప్త, అబ్బాయి లింబాద్రి, సంయుక్త కార్యదర్శిగా ఇరుమల శివలింగం ఎన్నికయ్యారని చెప్పారు. మెంబర్‌షిప్ కమిటీ చైర్మెన్‌గా లక్ష్మీనారాయణ, ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్‌గా కరిపె రవీందర్, జీఎల్‌టీ కోఆర్డినేటర్‌గా పుల్గం హన్మండ్లు, పీఆర్వోగా దాసరి రవీందర్ ఎన్నికయ్యారని ఆయన వివరించారు.

ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దు

- ఎన్ఎస్‌యూఐ

నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజుల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి (డీఐఈవో)కు వినతిపత్రాన్ని శనివారం అందజేశారు. అనంతరం వేణురాజ్ మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో ఫీజులు పేరుతో ప్రయివేట్ కళాశాలల యాజమాన్యాలు హాల్‌టికెట్లు ఇవ్వమని విద్యార్థులను వేధింపులకు గురిచేస్తే సహించబోమని, పరీక్షల సమయంలో వారిని మానసిక ఆందోళనకు గురిచేయొద్దని ఆయన హెచ్చరించారు. అలాగే హాల్ టికెట్లు జారీచేసే సమయంలో కళాశాల యాజమాన్యాలు ఇదే అదునుగా భావించి విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుంచి వివిధ రకాల ఫీజులు పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, వాటిపైన కూడా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు నిఘా ఉంచాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు నిఖిల్‌రెడ్డి, సయ్యద్ అష్రఫ్, శివ, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన టీఎన్జీవోఎస్ ఉద్యోగులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన తారిఖ్‌అన్సారీని నగరంలో గల తన స్వగృహంలో టీఎన్జీవోఎస్ ఉద్యోగులు ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టీఎన్జీవోఎస్ ఉద్యోగులు నాయకులు తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీకి బొకేను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ కిషన్, టీఎన్జీవోఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమృత్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో సంస్కారం నేర్చుకోవాలి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కంఠేశ్వర్

విద్యార్థులు విద్యతో పాటు సంస్కారాన్ని కూడా నేర్చుకోవాలని డాక్టర్ రమాదేవి అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఇందూర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ నాయకులు భరత మాత, సరస్వతి మాత చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ రమాదేవి హాజరై మాట్లాడుతూ.. స్వయంగా నిర్ణయాలు తీసుకునే విధంగా శక్తిగా మహిళలలో మరింత ఎదగాలని, సమాజంలో మహిళల బాధ్యత ఎంతో ఉందని, మాతృత్వంతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో విలువలు నైతికతను తెలిపే విధంగా బాధ్యత పోషించాలని అన్నారు. నేటి సమాజంలో ఆర్థిక పరిస్థితులు ఒక్కటే విలువైనది కాదని, కొత్త జనరేషన్ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. డాక్టర్లు మందులు ఇవ్వడం, ఉపాధ్యాయులు విద్య నేర్పడం బాధ్యత కాకుండా డాక్టర్లు వచ్చిన సమస్యను ఏవిధంగా ఉంది? దానిని ఏ విధంగా పరిష్కరించుకోవాలి ? ఎందుకు వస్తుంది ? అనే వివరాలను తెలుసుకోవడం బాధ్యత అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు విద్యను నేర్పడమే కాకుండా సంస్కారం నేర్పాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు పాపగారి రామకృష్ణరెడ్డి, కీర్తి సుదర్శన్, యార్లగడ్డ రాఘవేందర్, రాష్ట్ర మహిళా కన్వీనర్ యార్లగడ్డ నీలవేణి, తపస్ జిల్లా అధ్యక్షులు పరలి కృష్ణ వేణి, ప్రధాన కార్యదర్శి బట్టు బద్రీనాథ్, కోశాధికారి పులి ప్యాక రమేష్, జిల్లా ప్రచారక్ మెంబర్ ఉపేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మెళ్ళ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు



మాట్లాడుతున్న మారయ్యగౌడ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎస్ఎస్ ఆర్ జూనియర్ డిగ్రీ కళాశాలలో కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్ఆర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ హరితగౌడ్, చైర్మన్ మారయ్యగౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసారు. అలాగే ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా తెలంగాణ యూనివర్సిటీ భౌతిక శాస్త్ర విభాగం హెచ్ఓడీ డాక్టర్ హరిత బి.ఓ.ఎస్. డాక్టర్. లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను, సమాజంలో మహిళల ఔన్నత్యం, కుటుంబ నిర్మాణంలో సమాజ నిర్మాణంలో మహిళల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా గౌరవ అతిథులను కళాశాల మహిళా అధ్యాపకులు సిబ్బందిని సన్మానించారు. అలాగే కళాశాల సిబ్బంది అందరూ కుడా ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ హరిత గౌడ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బధిర పాఠశాలలో పరీక్షల సామగ్రి వితరణ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల బాదిర (మూగ, చెవిటి) పాఠశాలలోనే చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పట్టణ సామాజిక సేవకులు పట్వారి తులసి కుమార్ సామాజిక సేవలో భాగంగా రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల అవసర నిమిత్తం పరీక్ష ప్యాడ్స్, స్టేషనరీ ఐటమ్స్, మోడల్ పేపర్స్ విద్యార్థులకు ఉచితంగా శనివారం వితరణ చేశారు. ఈ సందర్భంగా పట్వారి తులసి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుంచి బాదిర విద్యార్థులకు పట్టణంలోని, చుట్టుపక్క గ్రామాల్లోని చదివే పదవ తరగతి విద్యార్థులకు అవసరాన్ని నిమిత్తం పరీక్ష ప్యాడ్స్, స్టేషనరీ ఐటమ్స్ నా వంతు సేవగా విద్యార్థులకు ప్రోత్సాహం, అవసరనిమిత్తం అందజేస్తున్నానని అన్నారు. చదువులో రాణించి ఉన్నత స్థాయిలో నిలవాలని విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణ కిరిట కుమారి మాట్లాడుతూ.. విద్యార్థులకు, సమాజానికి తన వంతు వ్యక్తిగత ఖర్చుతో ఇలాంటి సేవలు అందించడం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- రాష్ట్ర కార్యదర్శి సూర్య శివాజీ



ఆర్మూర్ : పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్/కమ్మర్‌పల్లి

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల సందర్భంగా మార్చి 13న ర్యాలీ, సభను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సూర్య శివాజీ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ 9వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈ నెల 13, 14 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం చేయాలన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1972 సంవత్సరంలో యూనియన్ ఆవిర్భవించిన నుంచి కార్మికులను జాగృతం చేస్తూ కూలీ పెంపుదల, కరువు భత్యం, బోనస్, గ్రాట్యూటీ, పీఎఫ్ ఈఎస్ఐ, అనేక సమస్యలపై పోరాడి విజయాలు సాధించిందని ఆయన తెలిపారు. బీడీ పరిశ్రమ కోటిన్నర మందికి జీవనాధారం అయిందని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం జీఎస్టీ, కోట్పా చట్టాల పేరుతో బీడీ పరిశ్రమను దెబ్బతీస్తూ సిగరెట్ కంపెనీలకు ఇతర మత్తు పదార్థాలు పానీయాలకు ప్రోత్సహిస్తుందని ఆయన విమర్శించారు. కోప్టా చట్టం నుండి బీడీ పరిశ్రమను మినహాయించాలని బీడీ పరిశ్రమపై విధించిన జీఎస్టీ ఎత్తివేయాలని సూర్య శివాజీ డిమాండ్ చేశారు. ఈ బహిరంగ సభలో ఐఎఫ్‌టీయూ ఆల్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ, ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీనివాస్, సామాజిక కార్యకర్త సంధ్య, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల..

కమ్మర్‌పల్లి : తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ 9వ రాష్ట్ర మహాసభలను సందర్భంగా ఈ నెల 13,14 తేదీల్లో నిజామాబాద్‌లో జరిగే ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర నాయకులు ఎండీ ఖాజా మొయినుద్దీన్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కమ్మర్‌పల్లి, ఉప్లూర్ గ్రామాలలో బీడీ కార్మికులతో సమావేశాలు నిర్వహించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1972 సంవత్సరంలో యూనియన్ ఆవిర్భవించిన నుంచి కార్మికులను జాగృతం చేస్తూ, కూలీ పెంపుదల, కరువు భత్యం, బోనస్, గ్రాట్యూటీ, పిఎఫ్ ఆఫీసు, అనేక సమస్యలపై పోరాడి విజయాలు సాధించిందని ఆయన తెలిపారు. బీడీ పరిశ్రమ కోటిన్నర మందికి జీవనాధారం అయ్యిందన్నారు. మోడీ ప్రభుత్వం జీఎస్టీ, చట్టాల పేరుతో బీడీ పరిశ్రమను దెబ్బతీస్తూ సిగరెట్ కంపెనీలకు, ఇతర మత్తు పదార్థాలు, పానీయాలకు ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ బహిరంగ సభలో ఐఎఫ్‌టీయూ ఆల్ ఇండియా కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ, ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీనివాస్, సామాజిక కార్యకర్త సంధ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఖాజా మొయినుద్దీన్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు పెద్ద ఆశన్న, అల్తాఫ్, చిన్న భూమన్న, లలిత, బాలమణి, బీడీ పాకెర్స్ రాకేష్, ప్రకాష్, కిషన్, మధు, ఎం. పోసాని తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో ఉచిత హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలో సుశ్రుత పిల్లల హాస్పిటల్ ఆర్మూర్ వారి ఉచిత హెల్త్ క్యాంప్‌ను ఆదివారం నిర్వహించనున్నట్టు సర్పంచ్ చంద్రకళ బాలకిషన్ శనివారం తెలిపారు. జ్వరం, మలేరియా, టైఫాయిడ్, ఊపిరితిత్తుల సమస్యలు, ఉబ్బసం ఇతర వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేశారు. గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు.

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు విజయ్ విద్యార్థినులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లాస్థాయి సౌత్ జోన్ సైక్లింగ్ మహిళాలీగ్ పోటీలను సైక్లింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన ఆదివారం జరిగినట్టు విజయ్ హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ వసంత తెలియజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పోటీదారులు ఈ పోటీలలో పాల్గొనగా తమ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న మేఘన, మధుశ్రీ అండర్-16 విభాగంలో పాల్గొని ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని కరస్పాండెంట్ ప్రభాదేవి తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలను కార్యదర్శి డా.అమృతలత, కరస్పాండెంట్ ప్రభాదేవి, అకాడమిక్ డైరెక్టర్ వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సుజాత, ప్రిన్సిపాల్ విజేత అభినందించారు.

ముస్లింల సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-భీంగల్

భీంగల్ పట్టణ కేంద్రంలోని మదర్స ఇందాతీయ దారూల్ ఉలూమ్‌లో ఈ నెల 12న జరిగే ముస్లింల సభను విజయవంతం చేయాలని అధ్యక్షుడు సాదత్ అలీ తెలిపారు. ఈ సభకు మైనార్టీ ముఖ్య నాయకులు హాజరుకానున్నారని కనుక మైనార్టీలందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సునీల్ యువసేన ఆధ్వర్యంలో ల్యాప్ టాప్ అందజేత

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండలంలోని పడగల్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మాడరేడి నవ్యశ్రీకి సునీల్ యువసేన ల్యాప్‌టాప్‌లను శనివారం అందజేశారు. కార్యక్రమంలో సునీల్ సేన సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.